


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

ఆదివారం 02, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# రక్తదానం మహాదానం

## యువం పౌండేషన్ ఛైర్మన్ డా.కూరపాటి ప్రదీప్ కుమార్

## వైద్యుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం..

## స్థానికుల నుండి అపూర్వ స్పందన

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

అన్ని దానాల్లో కెల్లా రక్తదానం మహోన్నతమైందనీ, అతిపెద్ద మహాదానమని యువం పౌండేషన్ ఛైర్మన్, కూరపాటి పిల్లల హాస్పిటల్ అధినేత డా.కూరపాటి ప్రదీప్‌కుమార్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు పంపింగ్ వెల్ రోడ్‌లో ఉచిత రక్తదాన శిబిరాన్ని వల్లెపు ఉపేందర్ (లక్కీ సౌండ్స్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా కూరపాటి ప్రదీప్ కమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు ఈ బ్లడ్ క్యాంప్ నిర్వహించారని తెలిపారు. చిన్నారుల బంగారు భవిష్యత్తుకు మార్గం చూపుతూ, తలసేమియా వ్యాధినుండి వారిని కాపాడేందుకు గాను వారికి అవసరమైన రక్తాన్ని అందించేందుకు ఏర్పాటుచేసిన ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, మద్దతుగా మిగతా 2లో..



# మరింతగా రాణించాలి

## కెరటం మీడియా పుస్తకావిష్కరణలో రాజకీయ ప్రముఖులు

## పత్రిక జిల్లా ఇంచార్జీ వనం నాగయ్యకు ప్రశంసలు

## ఘనంగా ఖమ్మం లెజెండ్స్ బుక్ ప్రారంభం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

గడిచిన కొన్నేండ్లలోనే అశేష జనావళికి చేరువై, వందలాది మంది ప్రముఖుల, సేవా, విద్య, వైద్యం, సామాజిక, రాజకీయ రంగాల్లోని ప్రముఖుల జీవిత చరిత్రలు, సక్సెస్ స్టోరీలు రాస్తూ సమాజంలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన కెరటం మీడియా కమ్యూనికేషన్స్ సంస్థ మరింతగా ప్రజలకు చేరువ కావాలని పలువురు రాజకీయ ప్రముఖకులు ఆకాంక్షించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం సీఎల్పీ



నేత మల్లు భట్టి విక్రమార్క, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మిగతా 2లో..




# మరింతగా రాణించాలి







(మొదటిపేజీ తరువాయి..)

మధుసూదన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు రాజకీయ నేతలు, జర్నలిస్టు సంఘాల నేతలు, వైద్య రంగంలోని ప్రముఖులు, తదితరులు 'ఖమ్మం లెజెండ్స్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెరటం మీడియా ఇంచార్జ్‌గా సీనియర్ పాత్రికేయులు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు వనం నాగయ్య అతికొద్ది సంవత్సరాల్లోనే ప్రజల స్థితి గతులపై, ప్రజల జీవన విధానాలపై, సనాతన సాంప్రదాయాలు, శాస్త్రీయ దృక్పదంతో మూఢ నమ్మకాలకు తావులేకుండా ప్రత్యేక కథనాలు రాయడం నిజంగా అభినందించ దగిన విషయమన్నారు. వనం నాగయ్య నేతృత్వంలో కెరటం పాత్రికేయుల బృందం ఇప్పటికే సుమారు 300మందికి పైగా ప్రముఖుల విజయగాథలను, ముఖాముఖి శీర్షికలను రాస్తూ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి నిరంతరం కొత్తదనంతో ముందుకెళుతున్న కెరటం డిజిటల్ మీడియాను ప్రతీ ఒక్కరూ ఆదరించడం హర్షించ దగిన విషయమన్నారు. రాబోవు రోజుల్లో మరింత మంది విజయగాథలను సమాజానికి పరిచయం చేయాలని కోరారు. పుకార్లను షికర్లు చేయించే కథనాలకు దూరంగా ఉంటూ, వాస్తవికతకు అద్దం పట్టేలా, శాస్త్రీయ దృక్పదానికి పెద్దపీట వేసేలా కథనాలు రాస్తున్న కెరటం న్యూస్ డిజిటల్ దినపత్రికను అభినందిస్తున్నామని అన్నారు. అందరి ప్రోత్సాహం, సహకారంతో మరింతగా ముందుకెళ్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి ఖమ్మం జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు(ఎన్‌వీ), బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్ కమర్తపు మురళి, బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, గ్రానైట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఉప్పల వెంకటరమణ, బీఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణు, బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య, సీనియర్ జర్నలిస్టులు ఆకుతోట ఆదినారాయణ, ఏనుగు వెంకటేశ్వరరావు, వనం వెంకటేశ్వర్లు, సాగర్ దువ్వ, చిర్రా రవి, వెలుగు దినపత్రిక బ్యూరో చీఫ్ ప్రశాంత్‌రెడ్డి, హెచ్ఎంటీవీ బ్యూరో ఇంచార్జ్ రామకృష్ణ, రాఘవ, చక్రవర్తి, నారపోగు వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, కే.రాంబాబు, కాపర్తి నరేంద్ర, మొగపోతుల సతీష్, కంచర్ల నవీన్, వనం జాన్ సూర్యప్రకాశ్, వనం సచిన్, మగినం శివకృష్ణ, జగదీష్, ఉల్లోజు పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం మహాదానం



నగరంలోని పంపింగ్ వెల్‌రోడ్డు, సమీప ప్రాంతాల్లోని స్థానికులు రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. వీరందరినీ డా.ప్రదీప్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వల్లెపు రమేష్, వేముల బిక్షం, యామిని మహేష్, అన్వేష్, సాత్విక్, వంశీ, పవన్, అనిరుద్ తదితరులు పాల్గొన్నారు. సుమారుగా 150 మంది రక్తదానం చేశారని అన్నారు.

(మొదటిపేజీ తరువాయి..)

నిలిచిన యువతను అభినందించారు. దేశ భవిష్యత్తుకు భావిభారత పౌరులైన యువకులు ఇలాంటి బృహత్తర కార్యక్రమాలకు నడుం బిగించడం నిజంగా అభినందించ దగిన విషయమన్నారు.చిన్నారులకు రక్తదానం చేసేందకు కలిసొచ్చిన యవతకు తనవంతుగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం








### భట్టి పాదయాత్రలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ

# మాణిక్ రావు ఠాక్రే

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారం నాడు రాత్రి ఖమ్మంలో కొనసాగుతుండగా ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ మాణిక్రావు ఠాక్రే , ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, పిసిసి మాజీ అధ్యక్షులు విహెచ్ హనుమంతరావు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు, పిసిసి మాజీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కుసుమ కుమార్ తదితర కాంగ్రెస్ నేతలు పీపుల్స్ మాస్ పాదయాత్రకు సంఘీభావం తెలిపి భట్టి విక్రమార్క అడుగులో అడుగులు వేస్తూ డీసీసీ కార్యాలయం నుంచి ఇల్లందు సెంటర్ వరకు నడిచారు.

## పీఆర్టీయు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంపీ రవిచంద్ర 20లక్షలు మంజూరు

- **ఎమ్మెల్యే వెంకటవీరయ్య, మాజీ ఎమ్మెల్సీ రవీందర్, పీఆర్టీయు అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎంపీ రవిచంద్ర కలిసిన టీచర్స్ నాయకులు**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

పీఆర్టీయు మేగజైన్ ఎడిటర్ ప్రసాద్ బర్త్ డే సందర్భంగా శాలువాతో సత్కరించిన ఎంపీ రవిచంద్ర ఖమ్మంలో పీఆర్టీయు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన నిధుల నుంచి రూ.20లక్షలు మంజూరు చేశారు.సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో పలువురు టీచర్స్ శనివారం రాత్రి ఎంపీ రవిచంద్ర కలిసి వినతిపత్రం అందజేశారు.ఎంపీ వద్దిరాజు వెంటనే సానుకూలంగా స్పందించి రూ. 20లక్షలు మంజూరు చేయడంతో పీఆర్టీయు నాయకులు ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఎంపీ రవిచంద్రను కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో పీఆర్టీయు ఖమ్మం జిల్లా అధ్యక్షులు మోతుకూరి మధు, ప్రధాన కార్యదర్శి ఆర్.రం గారావు, నాయకులు వైవీ,డి.వెంకటేశ్వరరావు, దమ్మలపాటి రవికుమార్, యుగంధర్, ఏసు రత్నం, చింతా కృష్ణయ్య,రత్నాకర్, లక్ష్మణాచారి తదితరులు ఉన్నారు.కాగా,పీఆర్టీయు మేగజైన్ ఎడిటర్ చిత్తలూరి ప్రసాద్ పుట్టినరోజు కావడంతో ఎంపీ వద్దిరాజు ఆయనకు మిఠాయి తినిపించి, శాలువాతో సత్కరించారు,అక్కడ ఉన్నవారంతా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.





# భట్టి, పొంగులేటిపై నిప్పులు చెరిగిన బీఆర్ఎస్

- **బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్**
- **కాంగ్రెస్ నేతలపై తీవ్రస్థాయిలో విమర్శలు**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సీఎల్పీ సభ్యుడు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లపై తీవ్రస్థాయిలో నిప్పులు జరిగిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ, తాతా మధుసూదన్.. స్కాముల పార్టీగా వర్ణించిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండడం ఆ పార్టీ చేసుకున్న దౌర్భాగ్యం అన్నారు. మధిర నియోజకవర్గ ఎన్నికల్లో తనను ఓడించేందుకు గతంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ ముఖం లో పెట్టుకొని తిరుగుతున్నాడని ప్రశ్నించిన భట్టి విక్రమార్క..! ప్రస్తుతం ఏ మొహం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీలో గుత్తేదారుడైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని చేర్చుకుంటున్నారో చెప్పాలి. అధికార పార్టీ కక్ష సాధింపులు చేస్తుందంటూ ఆరోపణలు చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి రోజురోజుకు మరింత దిగజారుతున్నాడు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నీ ఖమ్మం జిల్లా ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: మొదటిగా గతంలో కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను మీడియా సమావేశంలో ప్రదర్శించిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేరికపై అమితానందం వ్యక్తం చేస్తున్న మధిర నియోజకవర్గ శాసనసభ్యుడు, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గతంలో పొంగిలేటిని ఉద్దేశించి మాట్లాడిన ఆరోపణలను మీడియా సమావేశం వేదికగా మీడియా మిత్రులకు ప్రదర్శించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో ఏ ముఖ్యమంత్రి కెసిఆర్ గారిని ఆకాశాన్ని ఎత్తుతూ మాట్లాడిన విషయాన్ని మీడియా మిత్రులకు గుర్తు చేస్తూ వీడియోను ప్రదర్శించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కొనసాగుతున్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకమై పోడు పట్టాల పంపిణీనిపై అవాకులు చవాకులు పేలారు. రాష్ట్ర వ్యాప్తంగా పోడు పట్టాల పంపిణీ ప్రతిపక్ష నాయకులకు కనిపిస్తుందో లేదో చెప్పాలి.. ? పోడు భూముల రైతుల తరఫున, జిల్లా ప్రజల తరఫున, జిల్లా పార్టీ తరఫున ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కృతజ్ఞతలు.. భట్టి విక్రమార్క గుత్తేదారులంటూ బిఆర్ఎస్ నేతలపై ఆరోపణలు చేయడం సరికాదు. బట్టి విక్రమార్క గారే ఒక గుత్తేదారుడు. తను కాంట్రాక్టులు చేయడం లేదని చెప్పే ధైర్యం బట్టి విక్రమార్క ఉందా? అని ప్రశ్నించారు. సొంత పార్టీ పెడితే ప్రజలు హర్షించారని ఏ దిక్కు లేక కాంగ్రెస్ పార్టీలో చేరానని స్వయంగా శ్రీనివాస్ రెడ్డి చెప్పాడు. శ్రీనివాస్ రెడ్డికి రానున్న రోజుల్లో జిల్లా ప్రజలు జిల్లా నుండి తరిమికొడతారు. రైతులపై, తెలంగాణ ప్రజలపై కాంగ్రెస్ బిజెపి నాయకులు నిత్యం కుట్రలు పొందుతున్నారు. గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై జిల్లా రైతులను పొట్టన పెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది కాదా..? జిల్లా రైతులకు కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని జిల్లా ప్రజలను మర్చిపోలేదని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకునేందుకే వస్తున్నారేమో.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ప్రభావం లేదు. జిల్లా ప్రజల అభివృద్ధి, సంక్షేమం వైపే ఉన్నారు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 స్థానాలు గెలవడం ఖాయం.. గ్రూపు వివాదాలు కుమ్ములాటాలతో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు బజారున పడి మరింత పల్చ పడడం ఖాయం. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారి వెంట జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు గారు, జిల్లా యువజన అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య గారు, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పడాల నాగరాజు గారు, రూరల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గారు, కార్పొరేటర్ కమ్మర్తపు మురళి గారు, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ గారు, పగడాల నరేందర్, కోడిరెక్క ఉమా శంకర్, %ాణ% బుర్హాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కనిపించే దేవుళ్లు వైద్యులు

- బిలీఫ్ హాస్పిటల్ ఎండీ మేడంపూడి రమాజ్యోతి
- బిలీఫ్ హాస్పిటల్‌లో ఘనంగా వైద్యుల దినోత్సవం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మానవుని ప్రాణం నిలిపే వైద్యులు మన కండ్ల ముందు కదలాడే దేవుళ్లని ఖమ్మంలోని బిలీఫ్ హాస్పిటల్స్ ఎండీ మేడంపూడి రమాజ్యోతి అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం బిలీఫ్ హాస్పిటల్‌లో మేనేజింగ్ డైరెక్టర్ రమాజ్యోతి ఆధ్వర్యంలో ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రం నిపుణురాలు డా. శృతి, డా.రోహిత్ సమక్షంలో డాక్టర్స్ డే జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. అనంతరం జరిగిన సమావేశంలో రమాజ్యోతి మాట్లాడుతూ... వైద్యులు, సైన్స్ లేకపోతే ప్రపంచం యావత్తూ పెనుప్రమాదంలో పడ్డట్టేనని అన్నారు. మానవుని ఆయుష్షును నిలిపే వైద్యుల దినోత్సవం రోజున వారిని సన్మానించుకోవడం గొప్పవిషయమన్నారు. వారి సేవలను కొనియాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యులు చేస్తున్న పరిచర్యను గుర్తుచేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డా.ధనుంజయ్, కేవీ రమణ, తుషార్ దేశ్‌ముఖ్, డా.కృష్ణ, డా.అనిత, డా.క్రాంతి కిరణ్, డా.రుక్సానా, తదితరులు పాల్గొన్నారు.





## పార్ట్ టైం స్వీపర్లకు కనీస వేతనం రూ.27,000 చెల్లించాలి

- సమస్యలపై రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

**నేలకొండపల్లి:** నేలకొండపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం స్వీపర్లకు కనీస వేతనం 27,000 రూపాయలు చెల్లించాలని స్వీపర్ల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాఠశాల పార్టీ టైం స్వీకర్ల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పెరిగిన నిత్యవసర సరుకుల ధరల నేపథ్యంలో నెలకు 4000 రూపాయల వేతనం ఎలా సరిపోతుందని వారు ప్రశ్నించారు. పిల్లలు చదువులు, కుటుంబ ఖర్చులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం 27 వేలు ఇవ్వాలని, ఫుల్ టైం స్లీపర్ లగా ప్రమోట్ చేయాలని, జీవో 45 ప్రకారం తొలగించిన స్వీపర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, వారి స్థానంలో వారసులకు అవకాశం కల్పించాలని లేదా పదివేల రూపాయల ఎక్స్ గ్రేస్ చెల్లించాలని, చనిపోయిన స్వీపర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం స్లీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్కే ఇమామ్ ఖాదర్, కార్యదర్శి ఈ బాల్య, బి రాములు, డి సుఖియా తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గౌడౌన్ నిర్మాణ పనులు పరిశీలన

**ఖమ్మం, జూలై 1:** ఐడిఓసి ప్రాంగణంలో రూ. 2.78 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇవిఎం గౌడౌన్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన ఇవిఎం గౌడౌన్ పనులు సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే పూర్తయ్యేల కార్యాచరణ చేయాలన్నారు. ఈ నెల 15 లోపు మొదటి అంతస్థు స్లాబ్, వచ్చే నెల 15లోపు రెండో స్లాబ్ పూర్తి కావాలన్నారు. మొదటి అంతస్థు స్లాబ్ కాగానే లోపలి పనులు వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. లేబర్ పెంచాలని, పనులు వేగవంతం చేయాలని ఆయన అన్నారు. వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని అప్రోచ్ రహదారి, పనులకు ఆటంకాలు కలగకుండా ముందస్తు పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా రోడ్లు, భవనాల శాఖ ఇఇ శ్యామ్ ప్రసాద్, అధికారులు తదితరులు ఉన్నారు.







# గ్రూప్-4 పరీక్షలు ప్రశాంతం

## కలెక్టర్ వీపీ.గౌతమ్



**ఖమ్మం, జూలై 01 :** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ (టీఎస్పీఎస్సీ) ద్వారా శనివారం జరిగిన గ్రూప్-4 పరీక్షలు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 163 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు, 49774 అభ్యర్థులకు గాను ఉదయం మొదటి సెషన్ కు 40170 (80.70%), మధ్యాహ్నం రెండో సెషన్ కు 39968 (80.30%) అభ్యర్థులు హాజరై పరీక్షలు వ్రాసినట్లు ఆయన తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని అన్ని హాళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఐడిఓసిలో 10 ఫోన్లతో ప్రతి పరీక్షా కేంద్రంపై అనుక్షణం నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు. 33 రూట్లను ఏర్పాటుచేసి, 66 మంది రూట్ ఆఫీసర్లను, ప్రతి సెంటర్ కి గెజిటెడ్ స్థాయి అధికారిని లైజన్ అధికారిగా నియమించినట్లు ఆయన అన్నారు. సత్తుపల్లి, మధిర, బోనకల్ లోని గ్రామీణ ప్రాంతాల్లో సైతం పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆయన తెలిపారు. నిర్వహణపరంగా, భద్రతా పరంగా ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా పరీక్షలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

అంతకుముందు కలెక్టర్ ఐడిఓసి లోని స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా పత్రాలు, పరీక్షల సామాగ్రి పరీక్షా కేంద్రాలకు తరలింపు ప్రక్రియను పర్యవేక్షించారు. మొదటి సెషన్ పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షల సరళిని క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. కొనిజర్ల మండలం అమ్మపాలెం లోని బ్రౌన్స్ ఫార్మసీ కళాశాల, విజయ ఇంజనీరింగ్ కళాశాల, తనికెళ్ళ లోని జిల్లా ప్రజాపరిషత్ ఏర్పాటు చేసిన కేంద్రాలను కలెక్టర్ సందర్శించి, పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్నపత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్నం రెండవ సెషన్ లో జరిగే పేపర్-2 పరీక్షను కూడా ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, టీఎస్పీఎస్సీ నిబంధనలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు కలెక్టర్ సూచించారు.

## పరీక్షలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, జూలై 1:** పరీక్షల ప్రక్రియకు విఘాతం కల్గించే చర్యలను ఏ దశలోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం టీఎస్పీఎస్సి గ్రూప్-4 పరీక్షల సందర్బంగా ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని దరిపల్లి ఆనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో జరిగిన సంఘటనను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షా కేంద్రంలో ఉదయం పూట పరీక్ష వ్రాసిన నలుగురు అభ్యరులు, పరీక్ష అనంతరం ఇన్విజిలేటర్ కి పూరించిన ఓఎంఆర్ పత్రాలు ఇవ్వకుండా, పరీక్షా కేంద్రం నుండి వెళ్ళడానికి ప్రయత్నించారన్నారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు, పోలీసులు అభ్యర్థులను వారించి, ఓఎంఆర్ పత్రాలతో బయటకు వెళ్లకుండా అడ్డగించినట్లు తెలిపారు. ఇన్విజిలేటర్ మాట వినకుండా, వారి విధులకు ఆటంకం కల్గించి, ఓఎంఆర్ పత్రాలతో బయటకు వెళ్లినందుకు ఆ నలుగురు అభ్యర్థులపై చర్యలు తప్పవని, అభ్యర్థులను మధ్యాహ్న పరీక్షకు అనుమతిని నిరాకరించినట్లు కలెక్టర్ అన్నారు. ఉద్యోగాల కోసం ఎంతో కష్టపడి, ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి పరీక్షలు వ్రాస్తున్న అభ్యర్థుల ఆశలను వమ్ముచేసే ఇలాంటి సంఘటనలు సహించేది లేదని, అభ్యర్థులు ఈ విధంగా ఎందుకు చేశారో పూర్తి విచారణ చేపట్టి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినచర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు.



## ప్రతీఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలి

**ఖమ్మం, జూలై 1:** ప్రతీఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యక్తిగత సహాయకులు బిట్టా ప్రవీణ్ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా క్షయ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చికిత్స పొందుతున్న వారి సౌకర్యార్థం (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబులిటీ క్రింద ) సెంచరీ పరుపులను అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సేవచేయాలనే తలంపు చాలా ఉన్నతమైనదని, పేద రోగులకు 25 కార్పొరేట్ పరుపులను అందజేయడం గొప్ప విషయమన్నారు. సందర్భంగా ప్రవీణ్‌ను కలెక్టర్ అభినందించారు. చికిత్స పొందుతున్న రోగులకు ఆయన పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వరరావు, జిల్లా క్షయ నివారణాధికారి డా. వరికూటి సుబ్బారావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షణాధికారి డా. బి. వెంకటేశ్వర్లు, ఆర్ఎంఓ డా. శ్రీనివాసరావు, సిబ్బంది జయపాల్ పాల్గొన్నారు.



# పాదయాత్రతో సర్కారులో కదలిక

- తెలంగాణలో చుట్టుముట్టేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర
- తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి సరికొత్త ఊపు
- అధికారం వైపు అడుగులు వేసిన భట్టి పాదయాత్ర
- 109 రోజులు, 1360 కిలోమీటర్లు,
- 17 జిల్లాలు, 36 నియోజకవర్గాలు.
- 750 గ్రామాల్లో కొనసాగిన పాదయాత్ర
- గుమ్మడిపల్లి, పొన్నేకల్లులో పైలాన్‌లు ఆవిష్కరణ
- పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో కదం తొక్కిన ఏఐసీసీ, పిసిసి నాయకులులి
- మంచిర్యాల, జడ్చర్లలో లక్ష మందితో భారీ బహిరంగ సభలు
- ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్ వేందర్ సింగ్ సుఖ్, తమిళనాడు సీఎల్పీ లీడర్ సెల్వా పేరుతుంగై, చతిస్గడ్ ఇన్చార్జి ఎంపీ రంజిత రంజన్ సంఘీభావం
- నేడు ఖమ్మంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు తెలంగాణ గర్జన సభ



**ఖమ్మంప్రతినిధి, జులై01- కెరటం న్యూస్**

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బిఆర్ఎస్ సర్కారును కదిలించింది. ఫామ్ హౌస్ కే పరిమితమైన సీఎం కేసీఆర్ ను ప్రజల వద్దకు పరుగులు తీసేలా చేసింది. పోడు భూముల గురించి పట్టించుకోని సీఎం కేసీఆర్ ఈనాడు పట్టాలు పంపిణీ చేయడం పాద యాత్ర ద్వారా ప్రభుత్వంపై భట్టి చేసిన పోరాట ఫలితమే. ఈ పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తెలంగాణలో సరికొత్త ప్రజా విప్లవోద్యమంలా మారింది. నిరంకుశ నియంతృత్వ ధోరణి తో పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వ పీఠాలను కదిలి స్తోంది. అందుకనే భట్టి విక్రమార్క పాదయాత్ర చేసిన ప్రాం తాల్లో సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, మంత్రులు ముమ్మరంగా పర్యటిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని 109 రోజుల్లో చుట్టి ముట్టేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కాంగ్రెస్ లో సరికొత్త ఊపు తీసుకువచ్చింది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, ఆరోగ్యం క్షీణించిన లెక్కచే యకుండా భట్టి విక్రమార్క తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని నిర్విరామంగా 1350 కిలోమీటర్లు కొనసా గించిన ఈ యాత్రకు ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభించి సక్సెస్ కావడం ప్రత్యర్థి పార్టీలో ఇప్పుడు ఆందోళన మొదలైంది. తెలంగాణకు దిక్సూచిగా మారిన పీపుల్స్ మా ర్చ్ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ ని అధికారానికి చేరువ చేయడానికి దోహదపడడంతో ఇతర పార్టీల నాయకులు చెయ్యి అందుకోవడానికి సిద్ధమయ్యారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో నేడు నిర్వహించే తెలంగాణ జన గర్జన లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, గురునాథ్ రెడ్డి లాంటి నాయకులు కాంగ్రెస్ లో చేరుతుండటమే ఇందుకు నిదర్శనం.

17 జిల్లాలు, 36 నియోజకవర్గాలు, 750 గ్రామాల్లో కొనసాగిన భట్టి విక్రమార్క పాదయాత్రతో తెలంగాణ కాంగ్రెస్ కు గ్రాఫ్ పెరిగింది. భట్టి పాదయాత్ర ద్వారా ప్రజలతో మమేకమవుతున్న తీరు దివంగత వైఎస్సాఆర్ ను తలపిస్తుండటంతో క్షేత్రస్థాయి నుండి ప్రజలు మళ్లీ కాంగ్రెస్ కి పట్టం కట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇంత సుదూర ప్రయాణంలో ఎక్కడ తన స్వోత్కర్ష లేకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏమి చేస్తుందో చెప్పుకుంటూ వెళ్ళడం ఆయన రాజకీయ నిబద్ధతకు నిదర్శనం. ఇందిరమ్మ రాజ్యం రావాలి.. ఇంటింటా సౌభాగ్యం నెలకొనాలని.. నాటి వైఎస్సార్ బాట లోనే భట్టి విక్రమార్క ప్రజల కష్టాలను వింటూ వారికి కాంగ్రెస్ పార్టీ ఉందనే భరోసాను కల్పిస్తూ పాదయాత్ర చేయడం విశేషం.

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖర్ రెడ్డి ప్రజాప్రస్థానం పాదయాత్రలో రైతుల ఆత్మహత్యలకు గల కారణాలను తెలుసుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం ఉచిత కరెంటుపై చేసి రైతు సంక్షేమం. " కోసం అనేక పథకాలు తీసుకువచ్చిన తరహాలోనే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తన పాదయాత్రలో పోడు భూములు, ధరణి సమస్యలతో ఎదుర్కొంటున్న రైతులు ఇబ్బందులను నేరుగా తెలుసుకోవడంతో పాటు ఆ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో కూడా గట్టిగా చెప్పి తెలంగాణ కాంగ్రెస్ పూర్వ వైభవానికి బాటలు వేశారు. అనేక రకాల సమస్యలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని పరిష్కరిస్తామన్న భరోసాను భట్టి ప్రజల్లో కల్పించి రాష్ట్రం మొత్తం కాంగ్రెస్ వైపు చూసేలా చేశారు. అనేక సమస్యలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని పరిష్కరిస్తామన్న భరోసాను గట్టిగానే భట్టి ప్రజల్లో కల్పిస్తుండటంతో రాష్ట్రం మొత్తం కాంగ్రెస్ వైపు చూసేలా చేస్తోంది.

ఏఐసీసీ దిశా నిర్దేశంలో మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా, బోథ్ నియోజకవర్గం బజరహాత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో మొదలైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జూలై 2న ఖమ్మంకు చేరుకొని తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపిరి పోసింది. ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్ వేందర్ సింగ్ సుఖ్, తమిళనాడు సీఎల్పీ లీడర్ సెల్వా పేరుతుంగై, చతిస్గడ్ ఇన్చార్జి ఎంపీ రంజిత రంజన్, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి మాణిక్రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ శాసనసభ్యులు, టీపిసిసి నాయకులు ప్రతి పాదయాత్రలో పాల్గొని కదం తొక్కడం కాంగ్రెస్ శ్రేణులు సరికొత్త జోష్ను నింపింది.

తెలంగాణలోని 17 జిల్లాల్లోని బోథ్, ఖానాపూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాల, రామగుండం, ధర్మపురి, పెద్దపల్లి, హుజూరాబాద్, హుస్నాబాద్, వర్ధన్న పేట, వరంగల్ వెస్ట్, స్టేషన్ ఘన్ పూర్, జనగామ, అలేరు, భువనగిరి, ఇబ్రహీం పట్నం, ఎల్బీనగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, చేవెళ్ల, షాద్ నగర్, పరిగి, జడ్చెర్ల, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, దేవరకొండ, నాగార్జున సాగర్, నల్లగొండ, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో పాదయాత్ర విజయవంతంగా పూర్తిచేసుకుని నేడు ఖమ్మంలో జరిగే తెలంగాణ గర్జన సభకు చేరుకున్నది.

గెలుపు తీరాలకు చేర్చే చుక్కానిలా భట్టి గిరిజనులు, ఆదివాసీలు, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలు, అట్టడుగు వర్గాలు, అణగారిన ఃహగా పేర్కొంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలుపు తీరాలకు చేర్చే చుక్కానిలా భట్టి విక్రమార్క పాదయాత్ర సాగింది. గతంలో కాంగ్రెస్ పార్టీకి దూరమైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అట్టడుగు, అణగారిన వర్గాలు తిరిగి పార్టీకి దగ్గర చేయడంలో భట్టి విక్రమార్క పీపుల్స్ మా ర్చ్ పాదయాత్ర విజయం సాధించిందని చెప్ప వచ్చు. కర్నాటక ఎన్నికల తర్వాత భట్టి పాద యాత్రతో తెలంగాణలోని అధికార బీఆర్ఎస్, బీజేపీలు నిస్తేజంగా మారాయి. భట్టి పాదయా త్రకు అడుగడుగున బ్రహ్మరథం పడుతుండ టంతో తెలంగాణలో ఆ రెండు పార్టీలకు ప్రజా దరణ తగ్గుతుండటం ఆయా పార్టీలలో ఆందో ళనకు గురిచేస్తుంది. ఇదే సమయంలో భట్టి పాదయాత్రతో కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోంది. దీంతో తెలంగాణ బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నుండి చాలా మంది నాయకులు కాంగ్రెస్ లో చేరడానికి ఆసక్తి చూపుతున్నారు. తెలంగాణ కాంగ్రెస్ లో అంతర్గత కలహాలు తగ్గుముఖం పడుతూ సీనియర్ నేతలంతా కలిసికట్టుగా ఒకే వేదికపై పనిచేస్తూ ముందుకు సాగుతుండటం, భట్టి పాదయాత్ర కాంగ్రెస్ ను అధికారంలో కూర్చుబెట్టేలా చేస్తుందని సీనియర్ రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.

**సామాన్యుడిగా టెంట్‌లోనే భట్టి..:** గాలి దుమారాలు.. విపరీత ఎండలు.. ఊహించని భారీ వర్షాలు.. అయినా కూడా తనతో నడిచే కార్యకర్తలతో సమానంగా టెంట్ లో ఉంటూ.. వారితో కలిసి తింటూ.. కలియ తిరుగుతున్న భట్టి విక్రమార్క.. సరికొత్త ట్రెండ్ సెట్టర్ గా పొలిటికల్ సర్కిల్స్ లో నిలిచారు. కాంగ్రెస్ నావను గెలుపు తీరాలకు చేర్చే.. చుక్కానిలా.. భట్టి విక్రమార్క ముందుకు సాగుతున్నారు.

**ప్రజలతోనే పండుగలు, జన్మదిన వేడుకలు..:** పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొదలైనప్పటి నుంచి భట్టి విక్రమార్క అడుగులు ముందుకే తప్పా వెనక్కి తిరిగి చూడలేదు. పాదయాత్ర మొదలైనప్పటి నుంచి వచ్చిన పండుగలను ప్రజలతోనే జరుపుకున్నారు. మార్చి 22న ఉగాది పండుగను కెరిమెరి మండలం ఝరి గ్రామం వద్ద ఆదివాసులు, గిరిజనులతో కలిసి కుటుంబ సమేతంగా జరుపుకున్నారు. ఆదివాసులు, గిరిజనులు, దళితులు, ఇతర అన్ని వర్గాలతో కలసి భోజనాలు చేశారు. మార్చి 30న బెల్లంపల్లి పట్టణంలో శ్రీరామనవమి వేడుకలను స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కోదండ రామాలయాన్ని సందర్శించి స్వామివారికి విశేషం పూజలు నిర్వహించారు. శ్రీరామ కళ్యాణోత్సవంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఏప్రిల్ 21న రంజాన్ పండుగను హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మి కుంట మండలం శాంతి నగర్ శివారు ప్రాంతంలో ప్రత్యేకం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మసీదులో ము స్లిం సోదరులకు ప్రత్యేకంగా ఇఫ్తార్ విందు ఇచ్చారు. జూన్ 15న పుట్టినరోజు వేడుకలను సైతం కాంగ్రెస్ శ్రేణులు అభి మానుల మధ్యన నల్లగొండ జిల్లా కనగల్ మండలం జీ చెప్పారు గ్రామంలో జరుపుకున్నారు. జూన్ 28న బక్రీద్ పండుగను పాలేరు నియోజకవర్గం చేగుమ్మ గ్రామంలో ముస్లిం సోదరులతో జరుపుకున్నారు.

**పాదయాత్రలో ముఖ్య ఘట్టాలు ఇవే..**

- మార్చి 16న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ను పిప్పిరి గ్రామంలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే ప్రారంభించారు.
- మార్చి 19న ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.
- మార్చి 22న కెరిమెరి మండలం ఝరి గ్రామంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 125 కిలోమీటర్ల మైలురాయిని చేరుకుంది.
- ఏప్రిల్ 14న మంచిర్యాల పట్టణంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా నిర్వహించిన సత్యాగ్రహ సభ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభం తెచ్చేలా జరిగింది. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరుకాగా.. దాదాపు లక్ష మంది ప్రజలు ఈ సభలో స్వచ్ఛందంగా పాల్గొనడం విశేషం.
- ఏప్రిల్ 16న శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టువద్ద 300 కిలోమీటర్ల మైలు స్టోన్ ను తాకిన పీపుల్స్ మార్చ్..
- మార్చి 29న జనగామ జిల్లా నర్మెట్టలో 500 కిలోమీటర్లు పూర్తి చేసుకుంది.
- మే 1న యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కొలనుపాకలోని మఠాలు, సోమేశ్వరాలయం సందర్శన
- మే 3న యాదాద్రి దేవాలయం, బస్వాపురం రిజర్వాయర్ ను సందర్శించారు.
- మే 5న భువనగిరి నియోజకవర్గం మగ్దుంపల్లి గ్రామంలో 600 కిలోమీటర్లు,
- చేవెళ్ల నియోజకవర్గం రామానుజాపూర్ లో 700 కిలోమీటర్ల పాదయాత్రను పీపుల్స్ మార్చ్ అందుకుంది.
- మే 15న వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు వద్ద పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు చేస్తున్న నిర్లక్ష్యం పైన రిటైర్డ్ ఇంజనీర్లు సామాజిక ఉద్యమకారులతో సమావేశం.
- జడ్చెర్ల నియోజకవర్గం కేశవరాంపల్లిలో 800 కిలోమీటర్లకు చేరుకోంది.
- మే 23న ఉద్దండపూర్ ప్రాజెక్టు సందర్శన, భూ నిర్వాసితులతో సమావేశం.
- మే 25న జడ్చెర్ల పట్టణంలో పీపుల్స్ మార్చ్ భారీ భహిరంగ సభ విజయవంతమైంది. ఈ సభకు హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
- మే 27న నాగర్ కర్నూలు జిల్లాలోని వట్టెం ప్రాజెక్టు సందర్శన భూ నిర్వాసితులతో సమావేశం.
- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న అచ్చంపేట నియోజకవర్గం, బలుమూరు మండలం కేంద్రంలో తెలంగాణ లక్ష్యాలు-సాధించిన ఫలితాలు అనే అంశంపై మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.
- జూన్ 3న అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ కు తమిళనాడు సీఎల్పీ లీడర్ సెల్వ పెరుతుంగై హాజరయ్యారు
- జూన్ 6న అచ్చంపేట నియోజకవర్గం జోగ్యా తండా ఎస్ఎల్బిసి టన్నెల్ పరిశీలన.
- జూన్ 8న దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలంలోని నక్కల గండి ప్రాజెక్టు పరిశీలన
- జూన్ 10న దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్ కు చతిస్గడ్ పార్టీ ఇన్చార్జి, ఏఐసీసీ సెక్రెటరీ, రాజ్యసభ సభ్యురాలు రంజిత రాజన్ హాజరయ్యారు.
- జూన్ 11న దేవరకొండ నియోజకవర్గం గుమ్మడవెల్లికి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ప్రవేశించడంతో.. వెయ్యి కిలోమీటర్లను మార్క్ ను చేరుకున్న సందర్భంగా పైలాన్ ఆవిష్కరణ చేశారు.
- జూన్ 18 నల్లగొండ జిల్లా పానగల్ లోని సోమేశ్వర నాథుడి దర్శనం
- పాదయాత్ర ప్రారంభించి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 23న
- నకిరేకల్ నియోజకవర్గం ఉప్పలపాడు గ్రామంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, సంబానీ చంద్రశేఖర్ లు కేక్ కట్ చేశారు.
- జూన్ 30న పాలేరు నియోజకవర్గం పొన్నెకల్లు గ్రామంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పైలాన్ ను ప్రజా యుద్ధనౌక గద్దర్, బీసీసీ మాజీ అధ్యక్షులు విహెచ్ హనుమంతరావులు ఆవిష్కరించారు.
- జూలై 1న ఖమ్మం జిల్లా కేంద్రానికి చేరుకున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర.